ఇట్వా రైటర్స్ వర్క్‌షాప్
రచయిత కథ

**జీవితం చరమాంకంలోవున్న అతనిపై ఆ అమ్మాయిలకి కసి ఎందుకు?**

# పనిష్‌మెంట్

ఎస్. మోహనహరి కథ

భువనగిరి బస్‌స్టాండ్‌లో హడావిడిగా దిగా

ఆ మధ్యాహ్నానికే నేనక్కడ ఉండాల్సింది మార్గమధ్యంలో ఇంజన్ చిన్న ట్రబుల్ ఇచ్చింది. చూడటానికి చిన్నదే అయినా దాన్ని రిపేర్ చేయడానికి నాలుగైదు గంటలు పట్టింది.

ముసురుకున్న చీకట్లో టెలిగ్రాఫ్ ఆఫీస్ వైపు నడిచాను.

టెలిగ్రామ్‌లోని మాటలు మనసులో మెదిలాయి.

''యువర్ వైఫ్ సీరియస్. స్టార్ట్ ఇమీడియట్లీ — యాదగిరి''

ఒకటి కాదు. రెండు!!

ఆ యాదగిరి ఎవరో తెలీదు. మొదట్లో రాంగ్ అడ్రసనుకున్నాను. రెండవది సరాసరి ఆఫీసు అడ్రసుకి వచ్చినప్పుడు ఆశ్చర్యపోయాను.

ఇరవైయేళ్ల క్రితమే లారీ దుర్ఘటనలో మూడ్రోజుల పసికందుతోబాటు భార్యని పోగొట్టుకున్న నిర్భాగ్యుడ్ని!

ఎవ్వరూ లేని ఏకాకిని!!

అలాంటి వాడికి ఏకంగా రెండు టెలిగ్రాములు వస్తే ఆశ్చర్యపడాల్సిన విషయమే. అందుకే క్యూరియాసిటీ ఆపుకోలేక బయల్దేరాను. టెలిగ్రాఫ్ ఆఫీసులో వాళ్ల అడ్రసు తెలుసుకోవాలి.

సడన్‌గా కరెంట్ పోయింది. వీధిలైట్లన్నీ ఆరిపోయాయి.

అమావాస్య నిశీధిలో మెల్లగా నడుస్తున్నాను.

దరిదాపుల్లో జనసంచారం లేదు.



ఎవరో పిలిచినట్లనిపిస్తే ఆగాను.

ఇద్దరమ్మాయిలు నా దగ్గరకు పరుగెత్తు కుంటూ వస్తున్నారు— చెప్పుతూ.

"అంకుల్! మేము సినిమా చూసొస్తుంటే రౌడీ వెధవలు మా వెంట పడ్డారు. మీరు మరోలా అనుకోకుంటే మేను ఆ చీకటి సందులోంచి వెళ్లాలి. మీరు కాస్త తోడుగా వస్తే... ప్లీజ్..." అన్నారు.

ఇద్దరు కుర్రాళ్లు మావైపే వస్తున్నారు.

"పదండి. మీకేం భయం లేదు" ధైర్యం చెబుతూ వాళ్లతోబాటు సందులోకి తిరిగాను.

కుర్రాళ్లిద్దరూ పరుగెత్తుకుని రానే వచ్చారు.

ఈ వయసులో వాళ్లని బెదిరించటం కన్న నయాన నచ్చచెప్పి పంపించాలనే ఉద్దేశంతో నోరు తెరిచేటంతలో... క్షణంలో... ఒకతను నా ముఖంమీద బలమైన ముష్టిఘాతం వేసేశాడు.

తట్టుకోలేక తూలిపడిపోయాను. స్టన్ అయ్యాను.

భయంతో ప్రాధేయపడిన అమ్మాయిలు ఆ రౌడీ కుర్రాళ్లతో కలిసిపోయి నవ్వుతున్నారు. భ్రమరాల్లా నన్ను చుట్టుముట్టేశారు.

మెదడు నిండా భీతిగొలిపే ఆలోచనలు.

వాళ్లని దొంగలనుకోనా?

అయోమయంగా వుంది.

ఒళ్లంతా ముచ్చెమటలతో గుండె వేగంగా కొట్టుకోవటం మొదలెట్టింది.

"ఒరేయ్, ముసలిపీనుగా! నోరు విప్పావంటే చూశావా ఈ కత్తి? మూరెడు కతిత నీ పొట్టలోకి దూరిపోతుంది. జాగ్రత్త. నడూ" అన్నాడొకడు.

"ఎక్కడికి!?"

నా చెంప ఛెళ్లుమంది.

అనంతమైన ఈ జీవన పయనంలో ఎందాకనో తెలీదు. కానీ, ఎన్నటికీ తరగని నా కన్నీటి ఖజానా ఈ కుర్రాళ్ల చేతుల్లో దోచుకోబోతుందని నేనూహించుకోలేదు.

కానీ, ఎందుకు? ఎందుకు నేనంటే వీళ్లకింత కక్ష!?

వాళ్ల చేతుల్లో చావు రాసుంటే నేనేం చేయగల్ను?

వీళ్లకెవరికి తెలుసు ప్రతిరాత్రి నేను చీకటి చాటున కుమిలి కుమిలి ఏడ్చిన సంగతి? వీళ్లలో ఎవరికి తెలుసు నా జీవితంలో సంభవించిన పిడుగులాంటి భయానక సంఘటనలు?!

నా హృదయ శ్మశానంలో దుఃఖాశ్రువులు నిండుకున్నాయని వీళ్లకెవరికి తెలుసు?

జీవితంలో ఒంటరివాడినై... క్షతగాత్రుడినై... నిర్జీవంగా బ్రతుకున్నానని ఈ పిల్లలకేం తెలుసు?

ఎంత ఉగ్గబట్టుకున్నప్పటికీ మనసులో ఉబుకుతున్న బాధ నిగ్రహించుకోలేక పోతున్నాను.

వాళ్లు నన్నొక పాత పెంకుటింట్లోకి తీసుకెళ్లారు. బ్రహ్మచారులు నివసిస్తున్నట్లు అక్కడి వాతావరణం స్పష్టంగా తెలుస్తోంది.

అబ్బాయిలిద్దరూ నా కాళ్లూ, చేతులూ కట్టేసి తమ పని అయిపోయినట్లు పక్కకి తప్పుకున్నారు.

ఓ అమ్మాయి నా దగ్గరకు వచ్చింది.

సింపుల్‌గా వుంది. ముఖంలో తెలివీ, సంస్కారం ఉట్టిపడుతున్నాయ్. బీదరికంలో పుట్టి పెరిగిన తాలూకు ఛాయలు ఆమెలో స్పష్టంగా గోచరిస్తున్నాయ్.

"ఎవరమ్మా? నీవు. నన్నెందుకిలా పట్టుకొచ్చారు. నా దగ్గర విలువైన వస్తువులేవీ లేవు. ఇదిగో. కావాలంటే నా దగ్గర

మూడొందలున్నాయి. తీసుకోండి'' అన్నాను.

''యూ డర్టీ స్కౌండ్రల్! ఈ పరిస్థితిలో కూడా నీ వక్రబుద్ధి పోనిచ్చావ్‌కాదు. న్నో. మేము దొంగలము కాము. బ్లడీ సన్ ఆఫ్ బిచ్...''

నా చెంపలమీద దెబ్బల వర్షం కసికసిగా కురిపించి... ఒగరుస్తూ... తీక్షణంగా చూస్తోంది.

''మేమెవరమో తర్వాత చెబుతాము. ముందు నీ సంగతి చెప్పు. నువ్వొక మోసకారివి. దగాకోరివి. టెల్మీ కాదంటావా?

''కాదమ్మా. మీరందరూ పొరబడుతున్నారు. నన్ను చూసి ఎవరనుకుంటున్నారో. ..''

''న్నో! డోంట్ టాక్ మోర్. యూ విల్ బి నాక్డ్ అవుట్ ఫ్రమ్ దిస్ హోల్డ్''.

దెబ్బతిన్న కోడెత్రాచులా బుసకొట్టిందామె.

ఏదో యంగ్‌స్టర్ సిల్లీ అల్లరనుకున్నాను. కానీ, వాళ్లలో నా పట్ల ఏదో బలీయమైన కసి, పగ, ద్వేషం ఉన్నట్లు తెలిసిపోయింది.

నాకు ఇది ఒక పెద్ద షాక్!! ఈ షాక్‌లో నేనెలాంటి పొరపాటు చేయలేదని వాళ్లని కన్విన్స్ చేయలేకపోతున్నాను.

మనసంతా చికాగ్గా గందరగోళంగా వుంది.

''యూ డేవ్స్ డర్టీ గూస్! ఐ విల్ సీ యువర్ ఎండ్. నీకు టెలిగ్రామ్స్ ఇచ్చిందెవరో తెలుసా? నేనే!!!''

వల్లమాలిన ఉక్రోషంతో, ఆవేశం ఉబికి వస్తున్న కన్నీటి రూపంలో వస్తుంటే ఆమె చెయ్యి మెరుపులా నా మెదుల్లా అబ్లాంగేటామ తాకింది.

బోర్లా పడ్డాను.

ఆమె అందమైన పెదవులు వికృతంగా ముడుచుకుంటూ చెట్టంత మనిషిని నన్ను చితకబాదుతూ... కుదిపేస్తూ అమాంతంగా నా కాలర్ అందుకుని పైకి లేపింది.

## జీతం



భార్యకు కథ చదివి వినిపిస్తున్నాడు కన్నబాబు

''అప్పుడు సుజాత మోహన్‌ని ప్రేమగా కావలించుకుంది...''

''ఏం! మోహన్‌కి ఆ రోజే జీతం అందిందా!'' ఠక్కున అడిగింది ఆండాళ్లు.

– గొంటు శ్రీనివాస్
(కడిమి)

నా షర్ట్ చింపుతూ పీలికలు చేసేసింది.

కుడితినపడ్డ మూషికంలా ఉక్కిరిబిక్కిరయి పోతున్నాను.

ఆత్మస్థైర్యం హృదయంలోంచి పారిపోతోంది.

వెళ్! వెళ్!! వెళ్!!!

ఊపిరి పీల్చుకోలేనంత వ్యవధిలో నా చెంపల మీద దెబ్బల వడగండ్ల వాన.

జీవితంలో నేననుభవించిన మానసిక వేదన ముందు ఆమె ద్వారా పొందే శారీరక వేదన ఓ తృణప్రాయం.

ఆమె కర్కశంగా చేస్తూ నా శరీరంలో ప్రళయం సృష్టిస్తుంటే ఎందుకో నాకామె మీద ఇసుమంతైనా ద్వేషభావం కల్గటం లేదు!

ఆ అమ్మాయి నన్ను మరోలా అర్థం చేసుకుంటోంది. ప్రక్కనున్న కుర్రాడి దగ్గరి నుంచి సిగరెట్ లైటర్ తీసుకుంది.

"లుక్! నీ మాయమాటల్తో ఒక అమ్మాయిని... ఇదిగో ఈ గుండెల మీద చేర్చుకుని దగా చేశావ్. ఇప్పుడు ఇదే ఛాతీని కాల్చి పారేస్తాను".

లైటర్ని నా ఛాతీ మీదికి తెచ్చిందామె. వేడికి తట్టుకోలేక ఛాతీ మీదున్న వెంట్రుకలు కాల్తూ మెలికలు తిరుగుతున్నాయ్. చర్మం కమిలిపోతోంది.

"నీ పెదవులతో ఒక అభాగ్యురాలిని ముద్దు పెట్టుకున్నావ్. ఔనా? ఫర్ దట్ యూ హావ్ టు బియర్ ఇట్."

లైటర్ని నా పెదవులను తాకించింది. భగ్గుమని పెదవులపైన మంట పుట్టింది. బాధ భరించలేక గింజుకున్నాను.

మిగతా వాళ్ళు హేళన చేస్తూ "వెల్ డన్, రేవతీ! వెల్ డన్" అంటూ ఆమెను ప్రోత్సహిస్తూ చప్పట్లు కొడుతున్నారు.

నా బ్రతుకు దుఃఖంతో ఆరంభమై ఇలా దుఃఖంతోనే అంతమౌతుందని ఆ అమ్మాయి మాటలు విన్నాక తెలిసిపోయింది.

"నీ తేనె కళ్ళు చాలా అందంగా ఉన్నాయ్ కదూ? ఈ కళ్ళతోనే ఒక కన్నెపిల్ల బ్రతుకుని బుగ్గి పాల్జేసేశావు. రేపు నీ కళ్ళల్లో సల్ఫ్యూరిక్ యాసిడ్ని వేస్తాను. అంతే. సింపుల్. నిన్ను చంపను".

నా అనుభవాలే వరద ప్రవాహాలైతే అందులో ఎగిసెగిసిపడే కెరటాలే సంఘటనలు!!

జీవితమంటే ఇదేనేమో!?!

"ఐ వాంట్ టు నో ది రియాలిటీ. నీకు రేపటి వరకు గడువిస్తున్నాను. ఇప్పటికైనా ఒప్పుకో. అదర్ వైజ్ శాశ్వతంగా గుడ్డివాడివ పోతావు. బీ కేర్ ఫుల్".

అబ్బాయిలను నా దగ్గర కాపలా వుంచి అమ్మాయిలిద్దరూ వెళ్లిపోయారు.

ఎవ్వరితో చెప్పుకోలేని దుర్దశ. పరిష్కారం కనిపించని సమస్య. అసలు—నా జీవితమే ఓ ట్రాజెడీ!! నా హృదయమొక వ్యథాతప్త శిథిల శకలము!

అణువణువు ఆవేదనతో ఆక్రోశిస్తోంది. మబ్బులు కమ్మిన ఆకాశంలా నా హృదయం తల్లడిల్లిపోతుంటే నీలిమేఘాల్లాంటి గత కాల పుస్మృతులు మనస్సులో నెట్టుకొస్తున్నాయి. యిఇరవైయేళ్ల క్రితం— అదొక సెన్సిటివ్ ఇష్యూ!

దేవరాజుగారు స్వయంగా ఇంటికి వస్తే బిత్తరపోయాను.

"శరత్! ప్రేమంటే ఏమిటీ నీ ఉద్దేశంలో?" అడిగారు ఉన్నట్లుండి.

"ప్రేమకి సరైన నిర్వచనము నేన్చెప్పలేనంకుల్! అయితే ఒకటి మాత్రం నిజం. ప్రేమికులు ఒకరి ఆత్మలో మరొకరు లీనమైపోతారు" అన్నాను.

"బహుశా ప్రేమంటే త్యాగం అనే మాటకి పర్యాయపదమని నా అభిప్రాయం ఏమంటావ్?"

"కరెక్ట్, అంకుల్!" సందేహిస్తూ తలూపాను.

"అలాంటప్పుడు నిన్ను మనసారా ప్రేమించిన సుశీల జీవితాంతం నీతోబాటు నువ్వనుభవించే దారిద్ర్యంతో బ్రతకాలని నువ్వు కోరుకుంటున్నావా? ఆమె సుఖమే కదా నువ్వు కోరుకునేది. అప్పుడే నిజమైన ప్రేమంటే ఏమిటో తెలుస్తుంది".

ఆయనలా ఎందుకంటున్నాడో నా కర్థం అయిపోయింది. కానీ, మా ఇద్దరిలో ప్రేమతో బాటు పెద్దలతో చెప్పుకోలేని బంధం ఉందని చెప్పాలనుకున్నంతలో—

"శరత్! నన్ను క్షమించు. నా బిడ్డ సౌఖ్యం కోసం నీ దగ్గరికి వచ్చాను. నువ్వు ఆమెను సుఖంగా చూడాలనుకుంటే నువ్వు తప్పుకోవాలి. ఎఫ్.ఆర్.సి.ఎస్. డాక్టర్‌తో సంబంధం ఖాయం చేశాను. మొదటి పెళ్లి పత్రిక నీకిస్తున్నాను. తీసుకో..."

ఆయన కళ్లు ప్రాధేయపడుతున్నాయి.

"నేను వెళ్లిపోతాను, అంకుల్! దూరంగా వెళ్లిపోతాను. కానీ, సుశీల ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే..."

"అదంతా నేన్చూసుకుంటాను".

ఆయనలా అంటే ఇంకేమనగల్ను? సుశీలను నేను మరచిపోగలనా?

నా సుశీల... నా సుశీల అందం ముందు మల్లెలెందుకు పనికి వస్తాయి, ఆమెకళ్లని చూసి కలువరేకులు కైపెక్కిపోతాయి. లేత గులాబీలుఆమె బుగ్గల్నిచూసి బుంగమూతి

## భయపెట్టేపీత



పీతలలో అనేక రకాలున్నాయ్. అయితే అందులో అత్యంత భయంకరమైన పీతను బొంబాయి నాచురల్ హిస్టరీ సొసైటీవారు అండమాన్ నికోబార్ దీవులలో పరిశోధనలు జరిపినప్పుడు పట్టుకున్నారు. దీని కాళ్ల పొడవు ఒక అడుగు, వ్యాసం రెండు అడుగులు. ఇది చకచకా కొబ్బరిచెట్టు ఎక్కి కేవలం బొండాలే తాగుతుంది. గుంజు ముట్టదు. రాత్రులు మాత్రమే సంచరిస్తుంది. చూడడానికి భయంకరంగా ఉంటుంది. ఇవి స్వజాతి రాకాసి ప్రాణులనే భక్షిస్తాయి. ఇవి చాలా అరుదు.

— శ్రీ శారద

పెట్టుకుంటాయి.

ఆమె చిర్నవ్వులుంటే చాలు వెన్నెల కాంతుల అవసరమే ఉండదు! అలాంటి ప్రణయ దేవతని మరచిపొమ్మంటే నిజంగా మరచిపోగలనా?

పలుమార్లు నా ఆహ్వానాన్ని అందుకున్న ఆ అధరాలు... మల్లెపూల వరుసగా స్వచ్ఛమైన పలు వరుస గుర్తుకొచ్చినప్పుడల్లా గుండె నెవరో మిక్సీలో పడేసి చికేస్తున్నట్లు బాధ!

చేస్తున్న ఉద్యోగం మానేసి ఆ రాత్రికి రాత్రే మకాం మార్చాశాను.

సుఖాంతం అనుకున్న నా జీవితంలో నా ప్రమేయం లేకుండా నిరాశ తీగలా చుట్టేసు కుంది. బిగుసుకుపోయింది.

మనోవేదనలో ఇరుక్కుని దారితప్పి దిక్కుతోచక త్రాగుడికి బానిసనై పోయాను. అంతటితో అంతం అనుకున్నాను. ప్రేమించిన వాళ్లల్లో ఏ ఒక్కరి నిర్లక్ష్యపణ చాలు జీవితమంతా శూన్యం అవడానికి, పతనానికి దారి తీయడానికి.

కానీ, నా జీవితంలో మరో మలుపు తిప్పే సంఘటన సంభవించింది.

ఆ రోజు— తప్పతాగి రోడ్‌మీద పడిపోయాను. కళ్లు తెరిచేసరికి ఇంద్రాణి కనిపించింది.

''ఎలా వుంది శరత్?'' అంటోంది.

''నాకేం బాగానే వున్నాను. కానీ, నేనిక్కడా!?''

''అమ్మతో మార్కెట్‌కెళ్లి వస్తుంటే నువ్వు రోడ్డుమీద స్పృహ లేకుండా పడిపోయి కనిపించావు. వెంటనే ఆటోలో తీసుకొచ్చాం'' అంది.

''ఉఫ్!'' లేచి కూర్చున్నాను.

''ఎందుకింత శ్రమ పడ్డావ్, రాణీ! నన్నట్లాగే దిక్కులేని చావుతో పోనిస్తే బాగుండేది''.

''హృదయానికి గాయం తగిలినట్లుంది'

''హృదయమెక్కడుతది రాణీ! పగిలిన గాజు పెంకుల్లా ముక్కలైపోయిందెప్పుడో''.

''వాటికి అతికించుకోడానికి త్రాగడం మొదలెట్టావా?''

''ఔను. నిస్సహాయుడ్ని! త్రాగకపోతే రేయింబగళ్లు మనోవేదన భరించలేకపోతున్నాను రాణీ! బీదవాడు ప్రేమించడానికి అనర్హుడా?'' అన్నాను.

''సుశీల గురించేనా నువ్వు మాట్లాడేది?–'' మామూలుగానే ప్రశ్నించింది.

జరిగిందంతా చెప్పేశాను.

''చూడు, శరత్! జీవితంలో ఒక మార్గం తప్పిపోతే తెలివిగా మరోమార్గం వెదుక్కోవాలి. గమ్యం చేరుకోవాలి. అదే బుద్ధి మంతుల లక్షణం...''

ఇంద్రాణి లేచి వంటింట్లోకి వెళ్లిపోయింది. ఆమె తిరిగి వచ్చే వరకు ఆమె మాటల్లోని అంతరార్థం గురించి ఆలోచిస్తున్నాను.

గాయపడినమనస్సు మరో నిర్ణయానికి వచ్చేసింది.

కాఫీ అందిస్తున్న ఇంద్రాణీతో ''నువ్వే మన్నావ్? బుద్ధిమంతులు ఒక దారి తప్పితే మరోదారి వెదుక్కుంటారు. ఔనా?''

"నిజం, శరత్! అలా చేయడమే నీకూ, నీ ఆరోగ్యానికి శ్రేయస్కరం. అలా కాని పక్షంలో వెన్నెల చల్లదనమిచ్చే ఈ ప్రేమ వుంది చూశావు అది అగ్గిలా మనల్ని మాడ్చివేస్తుంది" అంది వోరగా నావైపు చూస్తూ.

"అలా అయితే నేనీ ఒంటరితనం భరించలేకపోతున్నాను. నాకు నీ ప్రేమానురాగాలు కావాలి. ఇస్తావా?"

అలా అంటూనే ఉన్మాదంతో ఆమెను దగ్గరకు లాక్కొని గట్టిగా హత్తుకున్నాను. తమకంతో... నాజూకైన మెడ మీద్నుంచీ తేనెలూరే అధరాలపై ముద్దుల వర్షం కురిపించేశాను.

"నువ్వు కాదంటే నాకు మరణమే శరణ్యం".

"కాదనకు, ఇంద్రాణీ! రా. శాశ్వతంగా నన్ను నీ కౌగిట్లో బంధించు. నన్ను కాపాడుకో. ప్లీజ్".

"శరత్! శరత్!! శరత్!!"

అస్పష్టంగా గొణుగుతూ రెప్పపాటు కాలంలో ఆమె నన్ను గుండెలమీదికి తీసుకుంది.

ఇంద్రాణి నా మనో మైదానంలో పువ్వులా విచ్చుకుంది.

నా అర్ధాంగి అయిపోయింది.

మళ్లీ నా జీవితంలో సంతోషం... నవ్వులు!!


అదీనూ ఓ వసంతకాలమే!

విధి నాపై పగపట్టి వికటాట్టహాసం చేసింది.

మూడు రోజుల పసికందుతో... తన తల్లితో హాస్పిటల్ మంచి డిస్చార్జ్ అయి ఆటోలో వస్తుంటే లారీ ప్రమాదంలో నన్ను వంటరివానిగా చేసి శాశ్వతంగా వెళ్లిపోయింది.

కర్కశ భూయిష్టమైన ఈ ప్రపంచంలో దిక్కులేని ఏకాకినై జీవచ్ఛవంలా బతుకుతూ వస్తున్నాను.

ఏ క్షణంలోనైతే ఆమెని నా అర్ధాంగినిగా



చేసుకున్నానో ఆ క్షణం నుంచీ ఆ ముగ్ధమోహన రూపం నా హృదయంలో ముద్రించుకున్నాను. విధి విన్యాసంలో నా నుంచీ దూరమైన ఆమెని చెరిపేసుకోలేక పోయాను.

ఆ రూపం నాతోనే బూడిదైపోవాలి.

క్షణాల్లా దొర్లిపోయిన రోజులు... ఆనంద తరంగాలను తాకి త్రుళ్లిపడిన మనసు... కోరికలు కోకిలలై మన్నో సైకతాలపై గానం చేస్తూ... సాఫీగా ప్రేమతీరం వైపు సాగిపోతున్న నా జీవిత నావ విధి కొండరాళ్లని ఢీకొని చిన్నాభిన్నమైపోయింది.

నా కాళ్ల దగ్గర ఎవరిదో చల్లని, సుతిమెత్తని స్పర్శ తగిలినట్లయింది.

ఉలిక్కి పడ్డాను. అతికష్టంగా కళ్లు తెరచి చూశాను. ముందు మసగ్గా ఆ తర్వాత స్పష్టంగా కనిపించింది.

రేవతి!!

అగ్నిబింబాల్లా నిప్పులు కురిపించిన ఆమె కళ్లు కన్నీళ్లు రాలుస్తున్నాయి. నా పాదాలను ముద్దు పెట్టుకుంటూ నా కాళ్లకి కట్టిన బంధాలను విప్పేస్తోంది.

ఆమె వెనకాల యువకులిద్దరూ మౌనంగా... తనేకంగా నావైపే చూస్తున్నారు.

నా నుదుటిమీద, చెంపలమీద పరిచయమైన స్పర్శ ఒకటి నన్ను ప్రియమారస్పృశిస్తుంటే శరీరాన్ని కదిల్చే శక్తి కండరాలకు లేక పిలైనంత వరకు కళ్లు తిప్పి చూశాను.

సుశీల!?!

సంభ్రమంతో చూశాను.

ఆమెని చూడగానే దిగంతాల కావలి నుంచీ మహోత్తుంగ తరంగం చేసే హోరు! పాదరసంలా జారిపోతున్న ఒంట్లోని సత్తువ కాస్తంత మళ్లీ వచ్చినట్లయింది.

ఆమెని దీర్ఘంగా చూశాను.

అగాధపు ఏకాంతాన్ని మోసీమోసీ ఆమె ముఖం వాడిపోయిన పువ్వులా వుంది.

"సు...శీ...లా! ను...వ్..వ్..వ్వా?!"

అదురుతున్న అధరాలతో "ఔనండీ ఇరవై యేళ్ల నుంచీ మీ కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నాను. ఆ రోజు గుర్తుందా? మా మాన్న గారు మీ దగ్గరకు వచ్చారు. కానీ, నా కడుపులో మీ బిడ్డ పెరుగుతుందని మీకు తెలీదు. మీ కోసం ఆ రాత్రికి రాత్రే ఇల్లు వదలి వచ్చేశాను" ప్రేమార్మిత నయనాలు కన్నీళ్లతో స్నానం చేస్తుంటే కాసేపాకి మళ్లీ చెప్పసాగింది.

"మీ కోసం వెదకని చోటు లేదండీ. చివరికి ఈ వూరొచ్చి స్కూల్ టీచర్ పని చేస్తూ... మీరు ఎప్పటికైనా నా కోసం వస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నాను'
'.

చీరె చెంగుతో కళ్లు తుడుచుకుంది సుశీల.

మీ ఫోటో చూసుకుంటూ కుమిలి కుమిలి ఏడ్వని రోజంటూ లేదండీ. అది మన అమ్మాయి గమనించి మిమ్మల్ని అపార్థం చేసుకుంది. మిమ్మల్ని ఈ దుస్థితికి తీసుకొచ్చింది.

నా గుండెలో సంతోషం!!!

ఎడారిలో గుక్కెడు నీళ్లు దొరికినంత సంబరం!!

నేను ఒంటరివాడ్ని కాను!! నేను

బ్రతకాలి. భగవాన్! నేను బ్రతకాలి.

కానీ, నా కళ్లు మూతలు పడిపోతున్నాయి.

కాళ్ల దగ్గర నుంచీ ఒళ్లంతా చల్లదనం వ్యాపిస్తోంది.

''ఏమండీ! ఏమండీ!! ఎంత పని చేశావే?''

సుశీల మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

''డాడీ! డాడీ!!

రేవతి నా అరికాళ్లని చేతుల్తో రాస్తున్నట్లు ... వెక్కి వెక్కి ఏడుస్తున్నట్లు లీలగా తెలుస్తోంది.

నా ఒళ్లు మరింత చల్లబడిపోతోంది.

నన్ను వాళ్లు వచ్చిన ఆటోలోనే ఎక్కించుకుని హాస్పిటల్‌కి బయల్దేరారు.

సుశీల నన్ను తన ఒడిలో పడుకోబెట్టుకుంది.

రేవతి భోరున ఏడుస్తూ నా తనువంతా ప్రేమగా నిమురుతోంది.

నా శరీరంలో విశ్రాంతి సంపూర్ణంగా ఆవహించి నన్ను అచేతునిగా చేసేస్తోంది.

ఒంట్లోని శక్తిని కూడగట్టుకుని కళ్లు తెరిచాను.

మసక మసకగా కనిపిస్తున్న సుశీలను... నా సుశీలను తనివితీరా చూశాను.

మళ్లీ కళ్లు మూతపడిపోతున్నాయ్.

స్పర్శజ్ఞానం మెల్లమెల్లగా తగ్గిపోతోంది.

''క్విక్. ఇతడ్ని ఐ.సీ. యూనిట్‌లోకి తీసుకెళ్లండి'' అనే మాటలు అస్పష్టంగా వినిపించాయి.

అంతే

*

## హృదయం



రోజాతో చెప్పింది పూజ

''నా అంత విశాల హృదయం ఎవరికీ లేదని అతనెప్పుడూ అంటూంటాడు!''

''ఎవరతను!''

''మా టైలర్!''

''!!!''

– గొంటు శ్రీనివాస్
(కిడిమి)